# బలగం TV BALAGAM

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం 23 జూలై 2025 | www.balagamtv.com | పేజీలు 4


## టెట్ 2025 ఫలితాలు విడుదల

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో




%తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. ఈ సంవత్సరం పరీక్షకు మొత్తం 1,37,429 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అందులో 30,649 మంది విద్యార్థులు విజయవంతంగా ఉత్తీర్ణత సాధించారు. ఇది సుమారు 22 శాతం ఉత్తీర్ణత రేటు అని అర్థం. అంటే ప్రతి 100 మంది పరీక్ష రాసిన అభ్యర్థుల్లో సుమారు 22 మందికి మాత్రమే సక్సెస్ లభించింది. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ అయిన tgtet.aptonline.in/tgtet ద్వారా తనిఖీ చేయవచ్చు. ఈ క్రింది దశలను అనుసరించండి:

# కులగణన చారిత్రాత్మకం



- మోడీని జనగణనతో పాటు కులగణన కూడా చేస్తామనేలా చేశాం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉంది
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

కులగుణన సర్వే అవసరం లేదన్న మోడీని జనగణనతో పాటు కులగణన కూడా చేస్తామనేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేసిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుతం పకడ్బందీగా, విజయవంతంగా కులగణన సర్వే పూర్తి చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేకి ముందు, సర్వేకి తర్వాత అన్న చర్చ దేశవ్యాప్తంగా జరుగుతున్నదని అభిప్రాయపడ్డారు. కులగణన సర్వే చారిత్రాత్మకమైందని వ్యాఖ్యానించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల మద్దతు కూడగట్టేందుకు ఢిల్లీకి వెళ్తున్నామని చెప్పారు. ప్రవేశపెట్టి ఆమోదింపజేశామన్నారు. కులగణనలో తెలంగాణ దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రమైనా కుల గణన చేపట్టాలంటే తెలంగాణ ప్రభుత్వాన్ని అనుసరించాల్సిందేనని అభిప్రాయపడ్డారు. గతంలో దేశంలో చేపట్టిన వివిధ రకాల సర్వేలు, వారి అనుభవాలను సైతం పరిగణనలోకి తీసుకున్నామని గుర్తు చేశారు. సర్వేకు సంబంధించిన ప్రశ్నావళి తయారీ విధానం, జిల్లా, రాష్ట్రస్థాయిలో భాగస్వాములందర్నీ సర్వేకు ముందే సమావేశపరిచి వారి అభిప్రాయాలను తీసుకుని ముందుకు వెళ్ళామన్నారు. ప్రతి 150 ఇండ్లకు ఒక బ్లాక్, ప్రతి బ్లాక్‌కు ఒక అధికారిని నియమించామనీ, పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో సర్వే జరిగిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే వివరాలను స్వతంత్ర అనుభవజ్ఞుల కమిటీతో కలిసి విశ్లేషణ చేయించామని తెలిపారు. పారదర్శకంగా, పకడ్బందీగా సర్వే పూర్తి చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేకు అసెంబ్లీలో బీజేపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా మద్దతు ఇచ్చారనీ, పార్లమెంట్‌లోనూ పార్టీలకు అతీతంగా బీసీ బిల్లుకు మద్దతు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నదన్నారు. 50 శాతం రిజర్వేషన్ల క్యాప్‌ను తొలగించకపోతే భవిష్యత్తులో ఇబ్బంది కలుగుతుందనే ఆర్డినెన్స్ తీసుకువచ్చామనీ, ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదముద్ర వేస్తారనే నమ్మకముందని వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు దళితులు, బీసీలు, మైనార్టీలు అంటే చిన్న చూపు ఉందన్నారు. దేశంలో ఈ వర్గాలకు మేలు జరుగుతుంటే ఆయన పదేపదే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రామచంద్రరావు పాత్ర ఏంటో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్ల బిల్లు మేమే తెచ్చామనీ, మేమే పరిష్కరించుకోవాలని బీజేపీ అధ్యక్షుడు ప్రకటిం చారని వివరించారు. వారు విషయాన్ని మిగితా 2వ పేజీలో

# ఆందోళనలతో దద్దరిల్లిన ఉభయ సభలు



- రాజ్యసభ ప్రారంభంలోనే ధన్‌ఖడ్ రాజీనామా ప్రకటన
- లోక్‌సభలో విపక్ష ఆందోళనలతో రెండోసారి వాయిదా
- ఎస్ఐఆర్‌పై 12 నోటీసులకు అనుమతి నిరాకరణ
- పహల్గాం ఉగ్రదాడిపై చర్చ కోరిన సభ్యులు
- ఆపరేషన్ సిందూర్‌పై 16 గంటల చర్చకు అంగీకారం
- చర్చ ప్రారంభ సమయంపై ప్రభుత్వ-విపక్ష విభేదాలు

బలగం టీవి, న్యూఢిల్లీ

పహల్గాం ఉగ్రదాడి, బీహార్‌లో ప్రత్యేక ఓటరు జాబితా పరిశీలన , అలాగే వైస్ ప్రెసిడెంట్ జగదీప్ ధన్‌ఖడ్ అకస్మాత్తు రాజీనామా నేపథ్యంలో పార్లమెంటు రెండు సభలు లోక్‌సభ, రాజ్యసభలు మంగళవారం వాయిదాపడాయి. విపక్ష సభ్యుల ఆందోళనలతో సభలు కేవలం కొన్ని నిమిషాలే కొనసాగాయి.

**ధన్‌ఖడ్ రాజీనామా ప్రకటించిన రాజ్యసభ**

రాజ్యసభలో సభ ప్రారంభమైన వెంటనే, అధ్యక్ష స్థానంలో ఉన్న గ్యాంశ్యామ్ తివారీ, వైస్ ప్రెసిడెంట్ జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాను అధికారికంగా ప్రకటించారు. ఆయన నిర్ణయం రాజ్యాంగ పరంగా సంచలనం సృష్టించగా, దానిపై సభ్యులు చర్చ చేపట్టేలోపే సభ వాయిదా పడింది.

**లోక్‌సభలో ఆందోళన - మళ్లీ వాయిదా**

లోక్‌సభలో బీహార్‌లో ఎస్ఐఆర్‌పై చర్చ జరపాలని విపక్ష సభ్యులు పట్టుబట్టారు. కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, స్పీకర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న జగదంబికా పాల ఇచ్చిన హామీలను నిరాకరించిన సభ్యులు, నిరసనలు కొనసాగించడంతో సభను రెండవసారి వాయిదా వేశారు.

రాజ్యసభలో విపక్ష సభ్యులు బీహార్ ఎస్ఐఆర్, ధన్‌ఖడ్ రాజీనామా, పహల్గాం దాడిపై చర్చ కోరుతూ రూ.267 కింద 12 నోటీసులు ఇచ్చారు. అయితే డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ వీటిని అంగీకరించకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.

**ఆర్మీ ఆపరేషన్ పై ప్రత్యేక చర్చకు ఓకే - టైమింగ్‌లో విభేదాలు**

పాకిస్తాన్ ప్రాతినిధ్యంలోని ఉగ్రవాద గ్రూపులపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పై 16 గంటల ప్రత్యేక చర్చ నిర్వహించేందుకు బిజినెస్ అడ్వైజరీ కమిటీ అంగీకరించినప్పటికీ, చర్చ ఎప్పటి నుంచి ప్రారంభించాలి? మోదీ సమాధానం ఇవ్వాలా? అనే విషయాల్లో విపక్షం, అధికార పార్టీ మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నాయి.

సభల మధ్య జరిగిన నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో లోక్‌సభ, రాజ్యసభలు రెండూ మంగళవారం రోజు మిగతా కార్యక్రమాలను రద్దు చేసి, బుధవారం (జులై 23) ఉదయం 11 గంటలకు మళ్లీ సమావేశం కావాలని ప్రకటించాయి.

**సభ అంతరాయం వల్ల ప్రజాధన నష్టమవుతోంది: కిరెన్ రిజిజు**

సభలో గందరగోళానికి విపక్షమే కారణమని, చర్చకు సిద్ధంగా ఉన్న ప్రభుత్వం దానిని జరగనివ్వకుండా విపక్షాలు ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తున్నాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు అన్నారు. “విపక్షాలు చర్చ కోరుతున్నాయి. ప్రభుత్వం కూడా చర్చకు సిద్ధమే. అయినా సభను నడవనివ్వడం లేదు. ఇది ద్వంద్వ ధోరణి. మీరు చర్చ చేయాలంటే గందరగోళం సృష్టించకుండా సభ నడవనివ్వాలి. మీరు ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# యూరియా కొరత లేదు

- కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్



బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

'రాష్ట్రంలో ఎక్కడా కూడా యూ రియా కొరత లేదు. అవసరం మేరకు అందుబాటులో ఉంచాం. ఎవరైనా యూరియా కృత్రిమ కొరత సృష్టించి, రైతులను ఇబ్బంది పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.' అని కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ పేర్కొన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లాలోని ఐడీవోసీ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో యూరిత కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇదే సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో యూరియా కొరత లేనప్పుడు క్యూలైన్‌లు, పాస్‌బుక్కులు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లాలో యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని చెప్పారు. రైతుల అవసరాలకు తగినంత యూరియాను అందించాలని కోరారు. గతంలో లేని కొరత ఇప్పుడెందుకు వస్తున్నదని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని విమర్శించారు.

కన్నెపల్లి వద్ద మోటర్లు ఆన్‌చేసి, నీళ్ల పంపింగ్ చేసి రిజర్వాయర్లను నింపాలని, దీంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు మంత్రి వివేక్‌ను కోరారు. సాగునీరులేక రైతులు వరినాట్లు వేయలేదని.. సిద్దిపేట జిల్లాలోని ప్రధాన రిజర్వాయర్లను కాళేశ్వరం జలాలతో నింపి సాగునీటిని విడుదల చేయాలని కోరారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు సాధ్యమే

- బీజేపీ నిజస్వరూపం తెలుసుకోవాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్



బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ బీజేపీ నాయకుల వ్యాఖ్యలపై రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం సాధ్యమేనని స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

“బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం అని బీజేపీ నేతలు చెబుతుండటం అవాస్తవం. తమిళనాడులో ఇదే విధంగా రిజర్వేషన్లు అమలయ్యాయి” అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రం తరఫున బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే ఈ ప్రక్రియ ఎంత త్వరగా జరిగిందో చూస్తామని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు వంటి కీలక పదవుల్లో బీసీలు ఉన్నారని గుర్తుచేశారు.

ఇందిరా సహనీ కేసులో సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర సమాచారం ఉంటే, తగిన నిర్ణయం తీసుకోవచ్చని పొన్నం తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయంగా కుల సర్వే నిర్వహించిందని, కేబినెట్, శాసనసభ, గవర్నర్ ఆమోదం అనంతరం ఈ ప్రతిపాదనను కేంద్రానికి పంపిందని వివరించారు. “తెలంగాణలోని అన్ని బీసీ వర్గాలు, కుల సంఘాలు బీజేపీ నిజస్వరూపాన్ని గమనించాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిందే” అని డిమాండ్ చేస్తూ, ఈ విషయంలో బీసీ సంఘాలు ముందుండాలని మంత్రి కోరారు.

## ఓయూ క్యాంపస్‌ను 'క్లోజ్డ్'గా మార్చాలని నిరసన

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో



ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని క్లోజ్డ్‌గా క్యాంపస్‌గా మార్చాలని ఓయూ విద్యార్థులు డిమాండ్ చేశారు. ఓయూ విద్యార్థులు మంగళవారం ఆర్ట్స్ కళాశాల ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాంపస్‌లోకి బయట వ్యక్తులు వచ్చి మద్యం పార్టీలు, అసాంఘిక కార్యకలాపాలు చేస్తుండడంతో విద్యా వాతావరణం తీవ్రంగా ప్రభావితమవుతోందని తెలిపారు. కావున యూనివర్సిటీలోకి ప్రయివేటు వ్యక్తులు రాకుండా క్లోజ్డ్ క్యాంపస్ చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే పోలీసులు అక్కడకు చేరుకుని విద్యార్థులను అరెస్ట్ చేసి లాలాగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఓయూ క్యాంపస్‌లో సోమవారం బయటినుంచి వచ్చిన కొంతమంది యువకులు మద్యం సేవించి విద్యార్థులపై దాడి చేసినట్టు విద్యార్థులు ఆరోపించిన సంగతి తెలిసిందే.

# పట్టణాల్లో ఇందిరమ్మ ఇండ్లు



- మొదటి దశలో జిహెచ్ఎంసీ పరిధిలో
- జీవనోపాధికి ఇబ్బంది లేకుండా పేదలు ఉన్నచోటే జీ ప్లస్ 3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం
- స్థలాల గుర్తింపుపై నాలుగు జిల్లాల కలెక్టర్లతో సమావేశం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

గ్రామీణ ప్రాంతాల్లో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న చోటనే జి౦3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో హౌసింగ్ అధికారులతోపాటు జిహెచ్ఎంసీ కమీషనర్, హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజ్‌గిరి మేడ్చల్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌లతో పట్టణాలలో ఇందిరమ్మ ఇండ్లు, 2 బిహెచ్‌కే ఇండ్లపై సుదీర్ఘంగా సమీక్షించారు.

పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్‌కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఇష్టపడడం లేదన్నారు. గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్లలోకి పేదలు వెళ్లడం లేదని, ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని త్వరలో మొదటిదశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని తెలిపారు.

పట్టణ పరిధిలోని మురికివాడల్లో నివసిస్తున్న వారికి అక్కడే జి౦3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి వీలుగా స్థలాలను గుర్తించాలని సూచించారు. ప్రభుత్వ స్థలాలు, ప్రైవేటు వ్యక్తులకు చెంది పేదల అధీనంలో ఉన్న స్థలాలతో పాటు కబ్జాకు గురైన ప్రాంతాలను కూడా గుర్తించాలని, అదేవిధంగా భూదాన్ భూములను పేదల ఇండ్ల కోసం వినియోగించే వెసులుబాటు ఉన్నందున అటువంటి భూములను గుర్తించి సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని దీనికోసం ప్రతి జిల్లా కలెక్టర్ తమ పరిధిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించుకోవాలని సూచించారు.

జిహెచ్ఎంసీ పరిధిలో గల 166 మురికివాడలలో సుమారు 42,432 మంది నివసిస్తున్నారని , ఇంతవరకు హైదరాబాద్ జిల్లాలో 106, సంగారెడ్డిలో 5, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 12, రంగారెడ్డిలో 26 మురికివాడలలో సర్వే నిర్వహించి 25,501 కచ్చా ఇండ్లలో పేదలు ఉంటున్నట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. దీనిపై మరింత లోతైన పరిశీలన జరిపి ఎన్ని మురికివాడల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, జి౦3 పద్ధతిలో ఎన్నిఇందిరమ్మ ఇండ్లు నిర్మించవచ్చు అనే అంశాలపై ఈనెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో నియోజకవర్గానికి తొలి విడతగా ఇచ్చినట్లు 3,500 ఇండ్లకు బదులు పట్టణ నియోజకవర్గాల్లో జనాభాను దృష్టిలో పెట్టుకొని అదనంగా ఇండ్లను మంజూరు చేయాలని నిర్ణయించామని మంత్రిగారు తెలిపారు.

2 బిహెచ్‌కె ఇండ్లకు సంబంధించి సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరిల్లో కేటాయించిన వాటిలోకి హైదరాబాద్‌లో నివసిస్తున్నవారెవరూ అక్కడికి వెళ్లడం లేదని ఫలితంగా 30 వేల ఇండ్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇండ్ల కేటాయింపు పొంది అక్కడ మిగితా 2వ పేజీలో

## ఫుడ్ పాయిజన్‌తో ఒకరు మృతి

### అదే కుటుంబానికి చెందిన 9 మందికి అస్వస్థత

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

బోనాల పండుగను పురస్కరించుకుని ఇంట్లో నాన్ వెజ్ తిని ఆర్టీసీ కండక్టర్ మృతి చెందగా అదే కుటుంబంలో మరో 9 మందికి ఫుడ్ పాయిజన్ అయింది. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్ పేటకు చెందిన శ్రీనివాస్ యాదవ్(46) వృత్తిరిత్యా ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన భార్య రజిత, కూతుళ్లు జస్విత, లహరితో కలిసి వనస్థలిపురంలోని చింతలకుంట ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఈనెల 20న ఆదివారం బోనాల పండుగను పురస్కరించుకుని వారి ఇంటికి షాద్ నగర్‌లో ఉన్న శ్రీనివాస్ తల్లి గౌరమ్మ, తండ్రి, సోదరుడు సంతోష్ కుమార్, అతని భార్య రాధిక, కూతుర్లు పూర్విక, క్రితజ్ఞలు, మరో కుటుంబసభ్యుడు జీవన్ కలిసి వచ్చారు. పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు చికెన్, మటన్ బోటి వండుకుని భోజనం చేశారు. మిగిలిన నాన్‌వెజ్‌ను ఫ్రిజ్‌లో ఉంచారు. అనంతరం సోమవారం ఉదయం మిగిలిన మిగితా 2వ పేజీలో

## జగదీప్ ధన్కర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

బలగం టీవి, న్యూఢిల్లీ

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆమోదించారు. ఈ మేరకు రాష్ట్రభవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసేందుకు వీలుగా రాష్ట్రపతి భవన్ ఉప రాష్ట్రపతి రాజీనామా లేఖను కేంద్ర హెూంశాఖకు పంపింది. అనంతరం దీనిని హెూం శాఖ నోటిపై చేసి ఈ నిర్ణయం ఇప్పటి నుంచే అమల్లోకి వస్తుందని రాజ్యసభకు తెలిపింది. 12గంటలకు రాజ్యసభ ప్రారంభం కాగానే సభను నిర్వహిస్తున్న ఘనశ్యామ్ తివారీ నోటిఫికేషన్‌పై సభ్యలకు వివరించారు. కాగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ సోమవారం రాత్రి రాజీనామా చేసిన విషయం విదితమే.



## బీసీలకు మోసమే కాంగ్రెస్ అసలు ధోరణి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత వైఖరిపై బీఆర్ఎస్ తీవ్రంగా విమర్శలు గుప్పించింది. బోనాల సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో అందుబాటులో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీసీలపై కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరి పైన విస్తృతంగా చర్చించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశంలో కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని నేతలు విమర్శించారు. ఇప్పటికే నిబంధనల పరంగా న్యాయస్థానాల్లో ఆమోదం పొందదని తెలిసినా మరోసారి ఆర్డినెన్స్ ద్వారా మోసానికి పాల్పడుతోందని మండిపడ్డారు.

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కుల గణన శాస్త్రీయంగా జరగాలని మాట్లాడే కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో మాత్రం తప్పుడు గణన జరిపి బీసీల సంఖ్యను తగ్గించిచూపించిందని నేతలు ఆరోపించారు. అంతే కాకుండా, దీనిని జాతీయ రోల్ మోడల్‌గా చాటి చెప్పడమే బీసీలకు జరిగిన అవమానమన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని, ఇది బీసీలకు తీరని అన్యాయమని నేతలు విమర్శించారు. కేవలం మభ్యపెట్టడానికే బీసీ డిక్లరేషన్ వాడుకున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి, కొత్త పథకాలు తీసుకురాకపోవడం కూడా ద్రోహమేనని నేతలు అభిప్రాయపడ్డారు. ఇది బీసీలను మరోసారి దారుణంగా మోసం చేయడమేనని తేల్చేశారు.

## నేడు విద్యాసంస్థల బంద్

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సంఘనేతలు ఆరోపించారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోకడం వల్లనే మిగితా 2వ పేజీలో

# ఆగస్టు 10లోపు నియోజకవర్గాల వారీగా కార్డులు అందించాలి

- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



బలగం టీవీ, హైదరాబాద్

జిల్లాలో నూతన రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో కొత్త రేషన్ కార్డుల వెరిఫికేషన్, సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితో కలసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా పదేండ్ల తర్వాత రేషన్ కార్డులు ఇస్తున్నామనీ, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రమంతటా రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అలాగే రేషన్ కార్డులో మిస్ అయిన వారి పేర్లు యాడ్ చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల అందజేత ప్రక్రియ పూర్తయిన నియోజకవర్గంలోని అనుకూల ప్రాంతాలను గుర్తించి నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 25 నుంచి ఆగస్టు 10 వరకు నియోజకవర్గాల వారీగా నూతన రేషన్ కార్డుల అందజేత ప్రక్రియ ఉంటుందని మంత్రి వివరించారు. జీహెచ్ఎంసీ తరుపున ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాప్యం జరిగిందన్నారు. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలకు 15 మంది నోడల్ అధికారులను నియమించి నూతన రేషన్ కార్డులు వెరిఫికేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేశామని తెలిపారు. జిల్లాలో 43,115 రేషన్ కార్డులు కొత్తగా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లాలో నూతన రేషన్ కార్డుల కోసం 2,19,717 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో 92,842 దరఖాస్తులను పరిశీలించామనీ, ఇంకా 1,26,875 కార్డులు వెరిఫికేషన్ చేయవలసి ఉందని మంత్రి చెప్పారు. పరిశీలించిన వాటిలో 43,115 రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. పెండింగ్ అప్లికేషన్ ప్రాసెస్ వెరిఫికేషన్ సర్కిల్‌ల వారీగా నోడల్ అధికారుల పర్యవేక్షణలో వేగవంతంగా కొనసాగాలని ఆయన అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ నుంచి 1100 మంది ఆర్పీలను వెరిఫికేషన్ ప్రక్రియకు వినియోగించుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం ,పేర్లు యాడ్ చేయడం, దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేయడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో జరిగే ప్రక్రియపైనే రాష్ట్రంలో పాజిటివ్ దృక్పథం ఉంటుందనీ, ఇక్కడ జాప్యం చేయకుండా పని చేయాలని అధికారులను ఆదేశించారు. సివిల్ సప్లయ్ ,రెవెన్యూ, జీహెచ్ఎంసీలు సమన్వయం చేసుకొని వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అర్హులను మాత్రమే గుర్తించి కార్డులు అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

జిల్లాలో అధిక వర్షాలు కురుస్తుండటంతో వ్యాధులు ప్రబలి నష్టం జరగకుండా ముందస్తుగా శాంపిల్స్ సేకరించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ముందస్తుగా అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో మందుల కొరత లేకుండా రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అదే విధంగా వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. హై రిస్క్ ప్రాంతాల్లో ప్రత్యేక ఫోకస్ పెట్టాలని ఆయన వైద్యాధికాలను ఆదేశించారు. ముఖ్యంగా రాపిడ్ టెస్టులు కాకుండా శాంపిల్ టెస్ట్ చేపట్టాలన్నారు. అదేవిధంగా 91 పీహెచ్‌సీలు, 169 బస్తీ దవఖానాలలో వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందాలని ఆదేశించారు. ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపులు చేపట్టి టిబి నిర్ధారణ తర్వాత రెగ్యులర్ కోర్స్ మెడిసిన్ అందించాలని టీబీ అధికారులను ఆదేశించారు. స్లమ్ ఏరియాలలో ఎక్కువగా వైద్య క్యాంపులు చేపట్టి మెరుగైన వైద్యం అందించాలని, ప్రాంతాల వారీగా ఏర్పాటుచేసిన బృందాలచే ఫాగింగ్ చేపట్టాలని వైద్యాధికాలని సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ముకుందరెడ్డి, డీఆర్వో వెంకటాచారి, జీహెచ్ఎంసీ, పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా అధికారులు, డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటి, జిల్లా అధికారులు జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ చల్లా దేవి, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, వివిధ విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యాసంస్థల బంద్

(మొదటి పేజీ తరువాయి)

విద్యారంగం కుంటుపడిందని, దీనికి ప్రభుత్వమే భాద్యత వహించాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఎంఇఓ, డీఈఓ, తదితర పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అవినీతిని, గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న రూ.8వేల కోట్ల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధనా రుసుములను విడుదల చేయాలని, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# పట్టణాల్లో ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)

నివసించని వారందరికీ నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న 2 బి హెచ్ కే లను పూర్తిచేయాలని అలాగే వాటర్, కరెంట్, డ్రైనేజ్ వంటి కనీస వసతులను కల్పించి మిగిలిపోయిన 2 బి హెచ్ కే ఇండ్లను ఆగస్టు నెలాఖరులోగా కేటాయింపులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ విపి గౌతమ్, జిహెచ్ఎంసీ కమీషనర్ ఆర్‌వి కర్ణన్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హౌసింగ్ కాలనీస్ ఇన్స్‌పెక్షన్ యాప్‌ను మంత్రి పొంగులేటి ప్రారంభించారు.

## రేపు సిరిసిల్లలో కేసీఆర్ కిట్ల పంపిణీ

- కేటీఆర్

బలగం టీవి, హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం ఈ నెల 24న సిరిసిల్లలో కేసీఆర్ కిట్లను పంపిణీ చేయనున్నారు. గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వీటిని ఐదు వేల మంది తల్లులకు అందజేయన్నట్టు కేటీఆర్ తెలిపారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే ఉక్రోషంతోనే రేవంత్ ప్రభుత్వం కిట్ల పంపిణీ ఆపేసిందని కేటీఆర్ విమర్శించారు. 20 నెలల నుంచి కిట్లను ఇవ్వకపోవడంతో చాలా మంది తల్లులు బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కిట్ల పంపిణీ తర్వాత ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలకు వచ్చే వారి సంఖ్య పెరిగిందని ఆయన గుర్తుచేశారు. అలాంటి కిట్లను పంపిణీ చేయకపోవడం దుర్మార్గమని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేటినుంచి పాలిసెట్ తుదివిడత కౌన్సెలింగ్

బలగం టీవి, హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్, డిప్లొమా, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిసెట్ తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు పాలిసెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన మంగళవారం షెడ్యూల్ విడుదల చేశారు. బుధవారం ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించొచ్చనీ, ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. ఈనెల 24న ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని తెలిపారు. అదేనెల 24, 25 తేదీల్లో వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముందని పేర్కొన్నారు. ఈనెల 28న పాలిసెట్ తుదివిడత కౌన్సెలింగ్‌లో సీట్లను కేటాయిస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం https://tgpolycet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు

## బాలికపై లైంగిక దాడి

బలగం టీవీ, హైదరాబాద్

భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ బాలికపై వలస కార్మికుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పోలీస్‌స్టేషన్ ఎదురుగా నేషనల్ హైవే బ్రిడ్జి కింద మంగళవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె.బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బెంగళూరు జాతీయ రహదారి బ్రిడ్జి కింద పదేండ్ల బాలిక తన కుటుంబ సభ్యులతో కలిసి భిక్షాటన చేస్తూ జీవిస్తున్నది. గుజరాత్ రాష్ట్రానికి చెందిన సంజయ్ అలియాస్ ఇర్ఫాన్ హుస్సేన్(24) కొన్నేండ్ల కిందట బతుకుదెరువు కోసం శంషాబాద్‌కు వలసొచ్చాడు. మద్యం మత్తులో ఉన్న అతడు బ్రిడ్జి కింద నిద్రిస్తున్న బాలికపై తెల్లవారుజామున లైంగిక దాడికి ఒడిగట్టాడు. ఈ దారుణంపై కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఇన్‌స్పెక్టర్ బాలరాజు తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అరెస్టు చేశారు. బాలికను ఆస్పత్రికి తరలించి వైద్యపరీక్షలు చేయించారు. లైంగికదాడి జరిగినట్టు వైద్యులు నిర్ధారించారు. నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

# కులగణన చారిత్రాత్మకం

(మొదటి పేజీ తరువాయి)

సరిగ్గా అవగాహన చేసుకోలేదని భావిస్తున్నానని వివరించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు అనేది కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అంశమనీ, రాజకీయ పార్టీలకు సంబంధించినది కాదన్నారు. భట్టి విక్రమార్క లీగల్ నోటీసులకు భయపడే వ్యక్తి కాదనీ, సమయం వచ్చినప్పుడు పార్టీగా, వ్యక్తిగా లీగల్ నోటీసులకు సమాధానం చెబుతానని అభి ప్రాయ పడ్డారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు ఈ పద్ధతిలో కులగణన జరగలేదన్నారు. కులగణనకు సంబంధించి కేంద్రం ఏ సమాచారమడిగినా, ఎప్పుడైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కుల గణన విషయంలో అన్ని రకాల పరిణామాలను ఎదుర్కొనేందుకు ఒక పాజిటివ్ దక్పథంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. పార్టీలకు అతీతంగా అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు సహకరించాయనీ, పార్లమెంట్‌లో అందుకు భిన్నంగా ఆయా పార్టీలు వ్యవహరిస్తాయని అను కోవడం లేదని చెప్పారు. పదేండ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వాళ్ళు అన్ని గాలికి వదిలేశారనీ, మాకు నిబద్ధత ఉంది కాబట్టే ప్రణాళికా ప్రకారం ముందుకు వెళుతున్నామని గుర్తు చేశారు. కార్పొరేషన్ల ఛైర్మెన్ల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటుందని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో భట్టి మాట్లాడుతూ బీసీ బిల్లును త్వరితగతిన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి మద్దతు కూడగట్టడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది ఎంపీలు కూడా కలిసి వస్తారని గుర్తు చేశారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని మా నాయకుడు రాహుల్‌గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారని గుర్తు చేశారు. ఆ మేరకు విజయవంతంగా కులగణన పూర్తి చేసి క్యాబినెట్‌లో, ఆ తర్వాత అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింపజేశామన్నారు. కులగణనలో తెలంగాణ దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రమైనా కుల గణన చేపట్టాలంటే తెలంగాణ ప్రభుత్వాన్ని అనుసరించాల్సిందేనని అభిప్రాయపడ్డారు. గతంలో దేశంలో చేపట్టిన వివిధ రకాల సర్వేలు, వారి అనుభవాలను సైతం పరిగణనలోకి తీసుకున్నామని గుర్తు చేశారు. సర్వేకు సంబంధించిన ప్రశ్నావళి తయారీ విధానం, జిల్లా, రాష్ట్రస్థాయిలో భాగస్వాములందర్నీ సర్వేకు ముందే సమావేశపరిచి వారి అభిప్రాయాలను తీసుకుని ముందుకు వెళ్ళామన్నారు. ప్రతి 150 ఇండ్లకు ఒక బ్లాక్, ప్రతి బ్లాక్‌కు ఒక అధికారిని నియమించామనీ, పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో సర్వే జరిగిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే వివరాలను స్వతంత్ర అనుభవజ్ఞుల కమిటీతో కలిసి విశ్లేషణ చేయించామని తెలిపారు. పారదర్శకంగా, పకడ్బందీగా సర్వే పూర్తి చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేకు అసెంబ్లీలో బీజేపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా మద్దతు ఇచ్చారనీ, పార్లమెంట్‌లోనూ పార్టీలకు అతీతంగా బీసీ బిల్లుకు మద్దతు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నదన్నారు. 50 శాతం రిజర్వేషన్ల క్యాప్‌ను తొలగించకపోతే భవిష్యత్తులో ఇబ్బంది కలుగుతుందనే ఆర్డినెన్స్ తీసుకువచ్చామనీ, ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదముద్ర వేస్తారనే నమ్మకముందని వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు దళితులు, బీసీలు, మైనార్టీలు అంటే చిన్న చూపు ఉందన్నారు. దేశంలో ఈ వర్గాలకు మేలు జరుగుతుంటే ఆయన పదేపదే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రామచంద్రరావు పాత్ర ఏంటో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్ల బిల్లు మేమే తెచ్చామనీ, మేమే పరిష్కరించుకోవాలని బీజేపీ అధ్యక్షుడు ప్రకటిం చారని వివరించారు. వారు విషయాన్ని సరిగ్గా అవగాహన చేసుకోలేదని భావిస్తున్నానని వివరించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు అనేది కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అంశమనీ, రాజకీయ పార్టీలకు సంబంధించినది కాదన్నారు. భట్టి విక్రమార్క లీగల్ నోటీసులకు భయపడే వ్యక్తి కాదనీ, సమయం వచ్చినప్పుడు పార్టీగా, వ్యక్తిగా లీగల్ నోటీసులకు సమాధానం చెబుతానని అభి ప్రాయ పడ్డారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు ఈ పద్ధతిలో కులగణన జరగలేదన్నారు. కులగణనకు సంబంధించి కేంద్రం ఏ సమాచారమడిగినా, ఎప్పుడైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కుల గణన విషయంలో అన్ని రకాల పరిణామాలను ఎదుర్కొనేందుకు ఒక పాజిటివ్ దక్పథంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. పార్టీలకు అతీతంగా అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు సహకరించాయనీ, పార్లమెంట్‌లో అందుకు భిన్నంగా ఆయా పార్టీలు వ్యవహరిస్తాయని అను కోవడం లేదని చెప్పారు. పదేండ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వాళ్ళు అన్ని గాలికి వదిలేశారనీ, మాకు నిబద్ధత ఉంది కాబట్టే ప్రణాళికా ప్రకారం ముందుకు వెళుతున్నామని గుర్తు చేశారు. కార్పొరేషన్ల ఛైర్మెన్ల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటుందని వివరించారు.

## ఫుడ్ పాయిజన్‌తో ఒకరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

నాన్‌వెజ్‌ను వేడి చేసి తినగా మంగళవారం వారికి వాంతులు, విరోచనాలయ్యాయి. ఫుడ్ పాయిజన్ అతిగా అవటంతో శ్రీనివాస్ యాదవ్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగానే మతి చెందాడు. మిగితా కుటుంబసభ్యులంతా చికిత్స నిమిత్తం సమీపంలోనే ఓ ప్రయివేటు హాస్పిటల్ లో చేరారు. మతుడు తండ్రికి నాన్‌వెజ్ అలవాటు లేకపోవడంతో అతనికి ఏమీ కాలేదు.మతుడి తల్లి గౌరమ్మ, కూతురు జస్వితల పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. అయితే వారి పరిస్థితి మెరుగు కావడంతో బుధవారం వారిని జనరల్ వార్డుకు షిఫ్ట్ చేస్తామని ఆస్పత్రి వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలి..




**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ,వేములవాడ:**

మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్లో మహిళా బ్యూటీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మేకప్ మరియు హెయిర్ పే నిర్వహించిన ఒక్క రోజు సెమినార్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని అన్నారు..తము ఎంచుకున్న రంగాల్లో రాణిస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతులను అప్ గ్రేడ్ చేసుకుంటూ ముందుకు పోవలని,రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు..అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు చేయూత ఇస్తుందని అన్నారు.

**నూతన అంగన్వాడి సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన**

**బలగం టీవీ, జగిత్యాల:**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండలం పోరుమల్ల, కట్లకుంట గ్రామాల్లో 36 లక్షలతో నిర్మిస్తున్న మూడు అంగన్వాడి భవనాల నిర్మాణానికి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తుకు అంగన్వాడీలే పునాదులని, గత ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు.



# మహిళల ఆర్థికావృద్ధితోనే దేశం ప్రగతి..

- మహిళ సమాఖ్య దేశానికే ఆదర్శం
- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**బలగం టీవీ, ఇల్లంతకుంట**

వ్యాపారరంగంలో ఇల్లంతకుంట మహిళ సమాఖ్య దేశానికే ఆదర్శంగా నిలిచిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి గార్డెన్ లో మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబురాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వడ్డీలేని రుణాలు, బీమా మొత్తాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య జాతీయ స్థాయిలో 'ఆత్మ నిర్భర్ సంఘటన్' అవార్డు అందుకోవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఐకేపీ ద్వారా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు అందిపుచ్చుకొని వ్యాపార రంగాల్లో రాణిస్తూ తెలంగాణలో ఇతర స్వశక్తి సంఘాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మహిళా సమాఖ్య సభ్యులు వ్యాపార దృక్పథం, దక్షతను చాటుకున్నారని ఆయన ప్రశంసించారు.

మహిళల ఆర్థికావృద్ధితోనే దేశం ప్రగతి.. మహిళలు ఆర్థికంగా బలోపేతమైనప్పుడే దేశం ప్రగతి సాధిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని,అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని చెప్పారు. ఆనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాల ఉనికి దెబ్బతీసేలా వ్యవహరిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళ సంఘాలను మరింత శక్తివంతం చేస్తున్నదన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని అన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీవో శేషాద్రి, ఇల్లంతకుంట తహసీల్దార్ ఎంఎ ఫారుఖ్, మండల అభివృద్ధి అధికారి వై.శశికళ, ఐకేపీ ఏపీఎం కట్ట వాణిశ్రీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పసుల వెంకటి, పాశం రాజేందర్ రెడ్డి, ఎనగందుల ప్రసాద్, మాతంగి అనిల్, టీ.వీరేశం, ఆకుల సత్యం, సురేందర్ రెడ్డి, సత్యారెడ్డి, కె.నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో విద్యా వ్యవస్థలో పెను మార్పులు..

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ, జగిత్యాల**



మేడిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన కిచెన్ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. భోజనం నాణ్యత, ఇతర వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సిబ్బంది మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అలాగే, పాఠశాలలో త్రాగునీటి కోసం ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు, పాఠశాల పై అంతస్తు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని విప్ ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో విద్య వ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.



## చంద్రంపేట పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆషాడమాస బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ, "మనకు ఏ కష్టం వచ్చినా, కరువు కాటకాలు వచ్చినా, ప్రకృతి వైపరీత్యాల వల్ల అనారోగ్యాలు సంభవించినా, రక్షించమని అమ్మవారికి బోనం రూపంలో భోజనం సమర్పిస్తూ వేడుకుంటాము" అని తెలిపారు. అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను మర్చిపోవద్దని, వాటిని ముందు తరాలకు బహుమతిగా అందించాలని, మన సంప్రదాయాలను నిలబెట్టుకోవాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ బోనాల సంబరాలలో చిన్నారుల పోతరాజు వేషాలు, నృత్యాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల నుండి ప్రారంభమైన బోనాలు, డప్పు చప్పుళ్ళ మధ్య, పోతరాజుల ఆటపాటలతో గ్రామ పురవీధుల్లో ఊరేగి, మళ్ళీ పాఠశాలకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కంది సుజాత రెడ్డి, గ్రామ పెద్దలు సూర దేవరాజు, పాతూరి రాజిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ క్రిష్ణ కురుమ యాదవ సంఘం ఏకగ్రీవ ఎన్నికలు

- అధ్యక్షులుగా పోలే మల్లేశం

**బలగం టీవీ, బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలసాగర్ గ్రామ శ్రీ క్రిష్ణ కురుమ యాదవ సంఘం అధ్యక్షులుగా పోలే మల్లేశం, ఉపాధ్యక్షులుగా మ్యాకల నర్సయ్య, క్యాషియర్ ఏనుగుల అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శి గోట్ల ఐలయ్య, సలహాదారులుగా మిరుపాల కొమురయ్యాలను ఏకగ్రీవంగా కుల సభ్యులు ఎన్నుకున్నారు.



## ఘనంగా మాజీ ఎంపీ బోయినపల్లి జన్మదిన వేడుకలు

**బలగం టీవీ, ఇల్లంతకుంట**

కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు ,రాష్ట) ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా ఇల్లంతకుంట మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహ రెడ్డి అధ్యక్షతన ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మేన్ సిద్దం వేణు,ఇల్లంతకుంత మండల ప్యాక్స్ చైర్మన్ రొండ్ల తిరుపతిరెడ్డి,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,ఒగ్గు నర్సయ్య యాదవ్, కెవిన్ రెడ్డి,ఉడుతల వెంకన్న, బొల్లం వెంకటేశం,మీసరగండ్ల అనిల్ కుమార్,సాదుల్,,రమేష్,భాస్కర్, వొళ్లాల రవి,కొట్టె వెంకన్న, ఆకుల శ్రీను,తిరుపతిరెడ్డి,అంతగిరి భాస్కర్,అనిల్, కార్తీక్,నవీన్,గౌతమ్,ప్రేమ్,బాబు సింగ్ పాల్గొన్నారు.

## జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో దాశరధి శత జయంతి వేడుకలు

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

తెలుగు కవిత్వానికి కొత్త దిశ చూపిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల 100వ శత జయంతి సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని గీతా నగర్ (గర్ల్స్) హైస్కూల్లో ఘనంగా స్థానిక సాహితీ కారులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కవులు, సాహితీ వేత్తలు ఒకేచోట చేరి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. సభలో ప్రసంగించిన కవులు, దాశరధి కృష్ణమాచార్యులు కేవలం కవి మాత్రమే కాదు, స్వాతంత్ర్య సమరయోధుడిగా, సమాజ చైతన్యకర్తగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన రచనలు ఈనాటికీ ప్రజల్లో దేశభక్తి భావాలను రగిలిస్తూనే ఉన్నాయని వారు పేర్కొన్నారు.





# భారత్ అమ్మాయిలదే సిరీస్

### ఇంగ్లాండ్‌పై 2-1 తో వన్డే సిరీస్ కైవసం

**బలగం టీవీ, హైదరాబాద్**

ఇంగ్లాండ్ పర్యటనను భారత మహిళల క్రికెట్ జట్టు విజయగాభిరామంగా ముగించింది. డర్హామ్ వేదికగా జరిగిన మూడో వన్డేలో 13 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఆకాశాన్ని తాకిన ప్రదర్శనతో నాయకత్వం వహించగా, యువ పేసర్ క్రాంతి గౌడ్ 6 వికెట్లతో చరిత్ర సృష్టించింది.

**హర్మన్‌ప్రీత్ శతకంతో భారీ స్కోరు**

భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 84 బంతుల్లో 102 పరుగులు చేసి దుమ్మురేపింది. టాస్ గెలిచిన భారత్‌కు ఓపెనర్ స్మృతి మంధాన(45) మెరుపు ఆరంభాన్ని ఇచ్చింది. ఆ తర్వాత మిడిలార్డర్ బ్యాటర్లు హర్లీన్ డియోల్ (45) జెమీమా రోడ్రిగ్స్(50)లు ఇంగ్లండ్ బౌలర్ల భరతం పట్టారు. ఈ ముగ్గురు షాన్‌దార్ ఇన్నింగ్స్ ఆడడంతో టీమిండియా నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 318 రన్స్ చేసింది. అనంతరం ఇంగ్లండ్ 305 పరుగులు చేసి ఆలౌట్ అయింది.

# హాకీ ప్లేయర్‌పై సామూహిక లైంగికదాడి

- **నలుగురు కోచ్‌లు అరెస్ట్**

**బలగం టీవీ, హైదరాబాద్**

ఒడిశా రాష్ట్రం సుందర్‌గఢ్ జిల్లాలో అమానుష ఘటన చోటుచేసుకుంది. కేవలం 15 ఏళ్ల వయసున్న హాకీ క్రీడాకారిణిపై ఆమెకు శిక్షణ ఇచ్చే నలుగురు కోచ్‌లు సామూహిక లైంగికదాడికి పాల్పడిన ఘటన సంచలనం రేపింది. రూర్కెలాలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) కేంద్రంలో ఈ ఘటన జరిగింది. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు నలుగురు కోచ్‌లను అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం, బాధిత హాకీ క్రీడాకారిణి గత రెండేళ్లుగా రూర్కెలా సాయ్ కేంద్రంలో శిక్షణ పొందుతోంది. జూలై 3న సాయంత్రం శిక్షణ అనంతరం నలుగురు కోచ్‌లు ఆమెను ఒక లాడ్జ్‌కు తీసుకెళ్లి సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ విషయాన్ని బయటపెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆమెను బెదిరించినట్లు బాధితురాలు పేర్కొంది. దారుణ ఘటనను భరించలేక బాధితురాలు జూలై 21న రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. భువనేశ్వర్ డీసీపీ ప్రతీక్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ... నలుగురు కోచ్‌లపై పలు తీవ్ర సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని వెల్లడించారు. బాధితురాలి వాంగ్మూలాన్ని సోమవారం కోర్టులో నమోదు చేశారు.

## సమం చేస్తారా...

# సమర్పించుకుంటారా..?

- **నేటి నుంచి భారత్ ఇంగ్లండ్ నాలుగో టెస్టు**
- **ఆకాశ్‌దీప్ కూడా దూరం**
- **జట్టును ప్రకటించిన ఇంగ్లండ్**



**బలగం టీవీ, హైదరాబాద్**

జులై 23న మాంచెస్టర్ వేదికగా భారత్ – ఇంగ్లాండ్ మధ్య నాల్గో టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటివరకు ముగిసిన మూడు మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ 2–1 ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో టీమిండియా కోణంలో ఈ మ్యాచ్ అత్యంత కీలకం. ఓడితే సిరీస్ కోల్పోయినట్లే.

ఇప్పటికే సిరీస్ పై పట్టు సాధించిన ఇంగ్లాండ్ జట్టు.. మాంచెస్టర్ టెస్టులో విజయంతో సిరీస్‌ను కైవసం చేసుకొని భారత జట్టుకు బిగ్ షాకివ్వాలని భావిస్తోంది. ఇందులో భాగంగా నాల్గో టెస్టులో భారత్‌ను ఢీకొట్టబోయే జట్టును ఇంగ్లాండ్ ప్రకటించింది. సుదీర్ఘ విరామం తరువాత లియామ్ డాసన్ తిరిగి ఇంగ్లాండ్ టెస్టు జట్టులో చేరాడు. దాదాపు ఎనిమిది సంవత్సరాల తరువాత అతనికి టెస్టు జట్టులో చోటు దక్కింది. లార్డ్స్ టెస్టులో షోయబ్ బషీర్ గాయం కారణంగా ఫోర్త్ టెస్టుకు దూరమయ్యాడు. అతని స్థానంలో లియామ్ డాసన్ తుది జట్టులోకి వచ్చాడు.

35ఏళ్ల డాసన్ చివరిసారిగా 2017లో నాటింగ్‌హామ్‌లో దక్షిణాఫ్రికాపై టెస్టు మ్యాచ్ ఆడాడు. అంతకుముందు సంవత్సరం (2016)లో చెన్నైలో భారత్ తో జరిగిన మ్యాచ్ లో అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఆడిన మూడు టెస్టుల్లో ఏడు వికెట్లు తీశాడు. బ్యాటింగ్ లో 66 పరుగులు చేశాడు. చాలాకాలంగా టీ20 లీగ్ లో ఆడుతున్నాడు. అయితే, ఫోర్త్ టెస్టులో భారత జట్టు బ్యాటర్లను డాసన్ ఏమేరకు ఇబ్బంది పెడతారనేది వేచి చూడాల్సిందే.

**నాల్గో టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు ఇదే..**

జాక్ క్రాలే, బెన్ డకెట్, ఆలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), లియామ్ డాసన్, క్రిస్ వోక్స్, బ్రైడాన్ కార్సే, జోఫ్రా ఆర్చర్.

**భారత్‌కు షాక్‌లు..**

కీలక మ్యాచ్‌కు ముందే భారత జట్టుకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లు ఒక్కొక్కరుగా గాయాల బారిన పడుతున్నారు. అనుకున్నట్టుగానే సిరీస్ విజేతను నిర్ణయించే ఓల్ట్ ట్రఫోర్డ్ టెస్టుకు పేసర్ ఆకాశ్ దీప్ దూరమయ్యాడు. గజ్జల్లో గాయం తో ఇబ్బంది పడుతున్న ఆకాశ్ నాలుగో టెస్టుకు అందుబాటులో ఉండడని మేనేజ్‌మెంట్ తెలిపింది. దాంతో సిరాజ్ తో కలిసి కొత్త బంతిని పంచుకునేది ఎవరు? అనేది ఆసక్తికరంగా మారింది.

గిల్ సేనకు జట్టు కూర్పు సమస్య తలెత్తింది. ఎవరిని ఆడించాలి? పేస్ దళంలో ఎవరికి చోటివ్వాలి? అనేది సవాల్‌గా మారింది. బర్మింగ్‌హామ్‌లో సంచలన స్పెల్(9 వికెట్ల)తో ఇంగ్లండ్ నడ్డివిరిచిన ఆకాశ్ గాయం తో ఆ మ్యాచ్‌లో బౌలింగ్ చేయలేదు. అతడి స్థానంలో లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్షదీప్‌ను ఆడిద్దామనుకుంటే అతడూ నెట్స్‌లో గాయపడ్డాడు.

స్క్వాడ్‌లోని ఇతరులపై ఆధారపడాలుకుంటే ఆ అవకాశం కూడా లేకపోయింది. పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ రెడ్డి సైతం మోకాలి గాయంతో స్వదేశం రానున్నాడు. ఈ నేపథ్యంలో ప్రధాన అస్త్రం జస్ప్రీత్ బుమ్రాను తప్పక ఆడించాల్సిన పరిస్థితి. ఆకాశ్ అందుబాటులో లేకపోవడంతో సిరాజ్, బుమ్రాతో పాటు మూడో పేసర్‌గా ప్రసిధ్‌ను తీసుకోవాల్సి రావచ్చు. తొలి మ్యాచుల్లో విఫలమైన శార్దూల్ ఠాకూర్ కూడా నితీశ్ బదులు తుది జట్టులో ఉండే వీలుంది.

లార్డ్స్‌లో విజయంతో జోరు మీదున్న ప్రత్యర్థిని నిలువరించాలంటే సమిష్టిగా రాణించాల్సిందే. ఎందుకంటే ఓల్డ్ ట్రఫోర్డ్‌లో గత తొమ్మిది మ్యాచుల్లో ఒక్క విజయాన్ని రుచిచూడలేదు. టీమిండియా.. నాలుగింట ఇంగ్లండ్ గెలుపొందగా.. మరో ఐదు మ్యాచులు డ్రాగా ముగిశాయి. అయితే.. బర్మింగ్‌హామ్‌లో విక్టరీతో నవ చరిత్ర లిఖించిన గిల్ బృందం.. మరోసారి చెలరేగితే స్టోక్స్ టీమ్‌కు కష్టాలు తప్పవు.



# ఈడీ నోటీసులకు సమయం కోరిన రానా

**బలగం టీవీ, హైదరాబాద్**

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలకమైన దర్యాప్తును కొనసాగిస్తోంది. టాలీవుడ్ సహా పలు చిత్ర పరిశ్రమల ప్రముఖులకు ఈడీ ఇప్పటికే నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసులు అందుకున్న వారిలో ప్రముఖ నటులు రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులు ఉన్నారు.

ఈడీ జారీ చేసిన సమన్ల ప్రకారం రానా దగ్గుబాటి జూలై 23న(నేడు) విచారణకు హాజరయ్యేలా ఆదేశించింది. అయితే, రానా రేపటి విచారణకు హాజరుకావడం లేదని, ఇంకా కొంత సమయం కావాలంటూ ఈడీని అభ్యర్థించినట్టు సమాచారం. విచారణకు అర్హమైన తేదీని కొత్తగా నిర్దేశించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ కేసులో రానా దగ్గుబాటి గతంలో జంగ్లీ రమ్మీ అనే ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌ను ప్రమోట్ చేశారన్న ఆరోపణల నేపథ్యంలో, ఆయన పీఆర్ టీమ్ స్పందించింది. 2017లో ప్రభుత్వం ఆమోదించిన లీగల్ యాప్‌లను మాత్రమే రానా ప్రచారం చేశారని, ఆ ఒప్పందం అప్పుడే ముగిసిపోయిందని స్పష్టం చేసింది. రానా చట్టబద్ధమైన వ్యవహారాల్లోనే పాల్గొన్నారని తెలిపింది.

# 25న 'వార్ 2' ట్రైలర్

**బలగం టీవీ, హైదరాబాద్**

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ నటుడు జూ.ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'వార్ 2'. యశ్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యచోప్రా నిర్మిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు అయాన్ ముఖర్జీ దర్శకుడు. ఆగస్టు 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక, ఈ సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో మూవీ ప్రచార కార్యక్రమాలను మేకర్స్ షురూ చేశారు. ఇందులో భాగంగా మేకర్స్ తాజాగా ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ట్రైలర్‌ను ఈ నెల 25న విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

కాగా, దాదాపు 2 నిమిషాల 39 సెకన్ల నిడివి గల ఈ ట్రైలర్‌కు సీబీఎఫ్‌సీ.. 'యూ/ఏ' (16 ప్లస్) సర్టిఫికేట్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ మూవీ ట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచడం ఖాయమని చిత్ర బృందం భావిస్తోంది. హృతిక్ రోషన్ కబీర్‌గా తిరిగి రాగా, తారక్ ప్రతినాయకుడి పాత్రలో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. కియారా అద్వానీ కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇది యశ్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్‌లో ఆరో చిత్రం.



# 26న తిరుపతిలో 'కింగ్‌డమ్' ట్రైలర్ లాంచ్

**బలగం టీవీ, హైదరాబాద్**




విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్‌డమ్'. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూలై 31న ప్రపంచవ్యాప్తంగా తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇప్పటికే టీజర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ వేడుకను జూలై 26న తిరుపతిలో జరుపబోతున్నట్లు విజయ్ దేవరకొండ ఎక్స్ వేదికగా ప్రకటించాడు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నాడు.

# 'హరిహర వీరమల్లు'పై స్పందించిన దర్శకుడు క్రిష్

**బలగం టీవీ, హైదరాబాద్**

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ నటించిన పీరియాడిక్ డ్రామా జూలై 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అయితే ఈ సినిమా కొంత భాగం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. హరిహర వీరమల్లు విడుదలకు ముందు క్రిష్ సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. "ఈ వీరమల్లు ఇప్పుడు ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాడు. అది నిశబ్ధంగా కాదు.. ఓ గొప్ప అశయంతో చరిత్రను ప్రజల ముందుకు తీసుకువస్తాడు. ఈ చిత్రం ఇద్దరు లెజెండ్స్ వల్లే ఈ సినిమా సాధ్యమైంది. వాళ్ల సినిమాల్లోనే కాదు.. నిజ జీవితంలోనూ ఎందరికో స్ఫూర్తి. అందులో ఒకరు పవన్‌కళ్యాణ్. ఓ అసాధారణమైన శక్తికి రూపం వస్తే అది పవన్. నిత్యం రగిలే అగ్నికణం ఆయన. హరిహర వీరమల్లుకి ప్రాణం పోసింది ఆయనే. ఆయన ఈ చిత్రానికి వెన్నుముక" అని క్రిష్ పేర్కొన్నారు. "ఇంకో వ్యక్తి నిర్మాత ఎఎం రత్నం. భారతీయ సినీ రంగంలో తనకంటూ గొప్ప అనుభవాలను పోగేసుకున్న శిల్పి. ఎంతో విశ్వాసంతో ఈ సినిమాను నిర్మించారు. ఇలాంటి సామర్థ్యం, పట్టుదల చాలా అరుదుగా ఉంటాయి. " అని అన్నారు.